

# మౌన గీతం

డాక్టర్. ప్రసాద్ కల్లూరి

ఉదయం ఆరు గంటల సమయం.

విజయవాడ స్టేషన్ యాత్రికుల రద్దీతో హడావిడిగా వుంది. అసలే కృష్ణ పుష్కరాల రోజులు అవడంతో అడుగుపెట్టడమే కష్టంగా వుంది.

రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరడానికి సిద్ధంగా వుంది. కిటికీ దగ్గర కూర్చుని స్టేషన్‌లోని ప్రయాణీకులను గమనిస్తున్నాడు సాత్విక్. అతని పక్కన వున్న వృద్ధ దంపతుల జంట ఏదో పిచ్చాపాటీలో మునిగివున్నారు.

రెండు నిముషాల్లో బండి బయలుదేరుతుందనగా హడావిడిగా ఎదురు సీట్లో వచ్చి కూర్చున్నారు నడి వయస్సులోవున్న ఓ వ్యక్తి. అతని వెంట పాతికేళ్ళయువతి.

నిండు గర్భిణిలా, నిదానంగా బయలుదేరింది ట్రైన్.

దరిదాపుల్లో రాజమండ్రి వున్నదనగా, టిఫిన్లు ముగించారు. సాత్విక్ చేతిలోవున్న వీక్ మేగజైన్ అడ్డుపెట్టుకుని, అప్రయత్నంగా కిటికీ పక్కనే, తన సీటుకు ఎదురుగా కూర్చున్న యువతిని గమనించసాగాడు.

ఆమె మాత్రం తన ధ్యాసలో కిటికీలోంచి పరిసరాలను గమనిస్తోంది.

ఎందుకో తెలియదుగాని, కొంతమందిని గమనించినపుడు ఏదో వ్యక్తీకరణకు అతీతమైన అనుభూతి కలుగుతుంది.

మనలో చాలా మందికి, ఏదో ఒక సందర్భంలో అనుభవంలోకి వచ్చిన విషయం అది. అటువంటి భావనకే లోనైన సాత్విక్ ఆమెను గమనించసాగాడు.

అతని ఆలోచనలకు అడ్డుతగులుతూ –

''బాబూ, బండి అన్నవరం చేరేసరికి టైం ఎంతవుతుంది'' ప్రక్కన కూర్చున్న వృద్ధుడు పలకరించడంతో వర్తమానంలోకి వచ్చాడు సాత్విక్.

''సుమారు పదకొండున్నర అవుతుందనుకుంటానండి. నేను కూడా మొదటిసారి ఈ ట్రైన్‌లో ప్రయాణించడం'' జవాబిచ్చాడు సాత్విక్.

వెనక్కివాలి రిలాక్సయ్యారు ఆ దంపతులు.

తిరిగి సాత్విక్‌లో అడొరేషన్‌తో మిళితమైన అబ్జర్వేషన్ మొదలైంది.

సామర్లకోట స్టేషన్‌లో వారపత్రిక కొన్నాడు సాత్విక్. దాదాపు అరగంట పైగా పుస్తక పఠనంలో మునిగిపోయిన అతను, కుదుపుతో ట్రైన్ ఆగడంతో తలపైకెత్తాడు.

ఎదురుగా కూర్చున్న యువతి తననే గమనిస్తున్నట్టు అనిపించింది.

ఏదో విధంగా పరిచయం చేసుకోవాలనుకున్నాడు.

''మాష్టారూ, మీరు కూడా వైజాగ్ వరకు వస్తున్నారా'' మొదలు పెట్టాడు సంభాషణని.

''లేదు బాబూ, అన్నవరంలో దిగాలి. అమ్మాయి ఆరు నెలలు ముందే మొక్కుకుంది. కాని, ఇప్పటిదాకా వీలుపడలేదు. మాకు ఈ రోజు, రేపు సెలవలు. అందుకే దర్శనానికి బయలుదేరాము'' అన్నాడు అమ్మాయి ప్రక్కన కూర్చున్న మధ్యవయస్కుడు.

''బైదవే, నా పేరు సాత్విక్. బ్యాంక్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్నాను. మీరు....'' ఎవరన్నట్టు అడిగాను.

''నా పేరు విశ్వనాథం నాయనా. ఈ అమ్మాయి నా కూతురు పేరు శృతి'' అంతకు మించిన వివ


తన సీటుకు ఎదురుగా కూర్చున్న యువతిని గమనించసాగాడు సాత్విక్. ఆమె మాత్రం తన ధ్యాసలో కిటికీ లోంచి పరిసరాలను గమనిస్తోంది. ఎందుకో తెలియదుగాని, కొంత మందిని గమనించినపుడు ఏదో వ్యక్తీకరణకు అతీతమైన అనుభూతి కలుగుతుంది. మనలో చాలా మందికి, ఏదో ఒక సందర్భంలో అనుభవంలోకి వచ్చిన విషయం అది.


రాలు బయటికి రాలేదు.

పర్లేదు జగన్నాథ రథం కదిలింది. అంటే, ఈ పరిచయ ప్రహసనాన్ని కాస్తముందుకు తీసుకెళ్ళవచ్చు అనుకున్నాడు సాత్విక్.

తను ఆమెనే గమనిస్తున్న విషయం ఎవరూ గమనించకుండా జాగ్రత్తపడ్డాడు సాత్విక్.

గంట గడిచింది. అంతలో సడన్‌గా ఆగింది రత్నాచల్.

అందరిలాగే, ఏమైందబ్బా అనుకున్నాడు సాత్విక్. తన చేతిలోని ''నవ్య'' ను విశ్వనాథం చేతికిందిస్తూ లేచి డోర్‌దగ్గరికి బయలుదేరాడు కారణం కనుక్కోవడానికి.

సాత్విక్‌కు తెలుసు, ఆయన చూసిన తర్వాత తన గెస్ నిజమైతే తప్పక శృతి చూస్తుందని అదే తనకు కావలసినది.

ట్రైన్ డోర్ దగ్గరికి వచ్చేసరికి అసలు విషయం తెలిసింది సాత్విక్‌కి.

బ్రేక్ సిస్టంను కంట్రోల్ చేసే వాక్యూం ట్యూబ్ కట్ అయిందట. అది రీప్లేస్ చేయడానికి కనీసం గంట పడతుందట.

ట్రైన్ నుంచి దిగి నిలబడ్డాడు సాత్విక్.

తనలాగే చాలా మంది అలా నిలబడటం కనిపించింది.

ఆవకాయ పచ్చడి పెట్టడం మొదలు అణుబాంబు తయారీ వరకు అన్ని టాపిక్స్ పైనా హాట్‌హాట్‌గా డిస్కషన్లు సాగుతున్నాయి.

తను కూడా కాలక్షేపం కోసం ఒక టీంలో చేరాడు కాసేపు.

సెట్ అయింతర్వాత హూటింగ్ వినబడటంతో అందరితోపాటు తను కూడా ట్రైన్ ఎక్కాడు సాత్విక్.

''అమ్మాయి శృతీ అన్నవరం పావు గంటలో వస్తుందట. మన లగేజ్ తీసి బయటపెట్టమ్మా'' కూతురికి చెప్పారు విశ్వనాథంగారు.

తలవూపి సీట్ క్రిందున్న లగేజ్ తీయబోతూ, తన చేతిలో వున్న వారపత్రికని తిరిగి సాత్విక్‌కు ఇచ్చింది శృతి.

ట్రైన్ ప్లాట్ ఫారం పైకి వచ్చి ఆగుతుంటే ఏదో తెలియని ''హాలో'' ఫీలింగ్ కలిగింది సాత్విక్ మనస్సులో.

నిజానికి వాళ్ళెవరో తెలియదు తనకి. ఏ సంబంధం లేదు.

కాని, ముఖ్యంగా శృతి వెళ్ళిపోతోందన్న ఫీలింగ్ మనస్సును బాగా డిస్టర్బ్ చేసింది.

లాజిక్‌కు ఏమాత్రం అందని స్థితి అది.


''ఎ ఫీలింగ్ దట్ హాజ్ టు బీ జస్ట్ ఎక్స్‌పీరియన్స్‌డ్. ఇట్ ఈజ్ బియాండ్ ఎక్స్‌ప్రెషన్''.

అలాగని అది లస్ట్ ఫిల్డ్ డిజైర్ కాదు. సాత్విక్ మనస్సాక్షిగా, శృతి మెడలో పవిత్రంగా మెరిసిపోతున్న మంగళ సూత్రాల తోడు, అది వయస్సు పరంగా కలిగే ఇన్‌ఫాచుయేషన్ అంతకన్నా కాదు.


విశ్వసించు - విజయాన్ని పొందు

తెలుగు/హిందీ/ఆంగ్లంలో లభించే ఉచిత పుస్తకానికై నేడే మాకు వ్రాయండి.

అబండెంట్ లైఫ్ రిసోర్సెస్
పోస్ట్ బ్యాగ్ నెం. 24,
సికింద్రాబాద్ - 500 026.







అలా అవడానికి తను స్వీట్ సిక్స్‌టీన్ వయస్సున్న వ్యక్తి కాదు. నలభయ్యవపడిలో పడ్డమనిషి.

మరి తనకు కలిగిన ఫీలింగ్ అంటారా, కేవలం తనకే అర్థమవుతుంది.

వాళ్ళిద్దరూ ప్లాట్ ఫారం దాటేవరకు అలా చూస్తూనే వుండిపోయాడు.

కనుమరుగవడానికి ముందు, ఒక్కమారు వెనక్కి తిరిగి చూసింది శృతి. ఆ ఒక్క చూపులో ఎన్నో ఫీలింగ్స్ కన్వే అయినట్లనిపింది.

చేతిలోవున్న నవ్యవీక్లీ తిరగెయ్యబోయిన సాత్విక్‌కు పుస్తకం మధ్యలో బైట పడింది నీట్‌గా మడిచిన ఓ తెల్లకాగితం.

క్యూరియస్‌గా బయటికి తీసి, మడతలు విప్పాడు. ముత్యాల్లాంటి అక్షరాలతో ముచ్చటగా వున్నదా ఉత్తరం.

''సాత్విక్ గారికి,

ఇంతకన్నా ఆప్యాయంగా మిమ్మల్ని సంబోధించాలన్నా, ఎలాగో తెలియడం లేదు.

మేము ట్రైన్ ఎక్కిన క్షణం నుండి మీరు నన్ను గమనిస్తున్నారని నాకు తెలుసు. అలా అడొరేషన్‌తో కూడిన చూపును ఆస్వాదించడం నాకు కొంత గర్వంగా కూడా అనిపించింది.

మీకో విషయం చెప్పనా.

మీరు ఏ విధంగా నన్ను గమనించాలని తాపత్రయపడ్డారో, నేను అంతకన్నా తపనడ్డాను.

ఏదో ఒక మిషతో మీరు నన్ను పలకరించాలని ప్రయత్నిస్తున్నారని, మాట్లాడాలని ప్రయత్నిస్తున్నారని తెలుసు.

కాని,

ఓ చేదైన వాస్తవాన్ని మీకు తెలపమంటారా?!

అందరిలాగా నాకు కూడా కోటి ఆశలు, అందాలను ఆస్వాదించగల అనుభూతిని అన్నిటినీ ప్రసాదించిన భగవంతుడు అంతరంగ భావాలను, ఆలోచనలను ''వ్యక్తీకరించే'' ''మాట'' అన్న వరాన్ని నాకు ఇవ్వడం మర్చిపోయాడు. ఓ చిన్న అపశృతి అది. మొదట్లో నేను కూడా ఎమోషనల్‌గా ''రియాక్ట్'' అయ్యేదాన్ని. ఇప్పుడు అలవాటు పడిపోయాను.

ఇక నా విషయానికొస్తే, గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాను.

ఆదర్శం పేరుతో ఓ మహానుభావుడు రెండు సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నాడు. సంవత్సరం బాగానే ''చలాకీ''గా నన్ను చూసుకున్నారు. అంతలో మొహం మొత్తింది. తనకు నేను తగిన దాన్ని కాదని జ్ఞానోదయం అవడంతో, తన దారి తాను చూసుకున్నాడు.

నో రిగ్రెట్స్!

అప్పటినుంచి, ఈ క్షణం వరకు చిన్న తనంలోనే తల్లికి దూరమైన నన్ను తల్లిగా, తండ్రిగా, స్నేహితుడిగా ఇలా అన్ని రూపాలలోనూ ఆదుకుంటున్న వ్యక్తి మా నాన్న.

అల్లికలు, కుట్లు అన్నీ నేర్చుకున్నాను.

పార్ట్‌టైం క్రింద పత్రికలకు ఫీచర్స్ రాస్తాను.

ఇవన్నీ మీకు ఎందుకు రాస్తున్నానో తెలుసా!

కొంతమందిని చూసినప్పుడు ఎందుకో అవ్యక్తానుభూతి కలుగుతుంది. అందుకు కారణం వివరించలేము.

మానసికంగా ''మన మనుషులు'' అన్న భావన ఏర్పడుతుంది.

అటువంటి వారితో మనసు విప్పి పంచుకోవాలనిపిస్తుంది.

అలాగని, మీరంటే నాకున్నది వయస్సు పరంగా ఏర్పడిన ఇన్‌ఫాచ్యుయేషన్ కాదు.

ఫిజికల్ డిజైర్ అంతకన్నా కాదు.

వీటన్నిటినీ మించిన ''సైకలాజికల్ టుగెదర్‌నెస్''.

మిమ్మల్ని తిరగి కలిసే అవకాశం లేకపోవచ్చు.

అలాగని నా మనసును మీ ముందు ఆవిష్కరించే అవకాశాన్ని ఈ ఉత్తరం ద్వారా వినియోగించుకోవాలనుకున్నాను.

అందుకే ట్రైన్ రిపేర్ జరుగుతున్న సమయంలో మీరు క్రిందికి దిగినప్పుడు ఆ సమయాన్ని వినియోగించుకున్నాను.

పక్కన కూర్చున్న నాన్న, ఏదో వ్రాసుకుంటున్నానని అనుకున్నారుగాని నన్ను ఏమీ అడ్డుకోలేదు. నవ్య చదువుకుంటూ కూర్చున్నారు.

ఎనీవే,

ఈ ఉత్తరం ముగించే ముందు ఒక చిన్న మాట.

ఏ మాత్రం నాతో పరిచయం లేని మీరు, నన్ను ఇంతలా ప్రభావితం చేయడం ఎంతో ఆశ్చర్యంగాను, ఆనందంగాను వుంది.

భగవంతుని కృప వుంటే, మరో మారు మిమ్మల్ని కలిసే అవకాశం వుంటుందని ఆశిస్తాను.

వుండనా మరి...

మీ

**శృతి''...**

చివరి అక్షరం చదివేలోపే సాత్విక్ కంటి కొలుకుల్లో పుట్టిన కన్నీటి చుక్క అప్రయత్నంగా జాలువారి ''శృతి'' మీద పడింది.

చెరిగిన అక్షరాలతోపాటు, చెదిరిపోయిన మనస్సు

సగటు మనుషుల తర్కానికి, మయోపిక్ మెంటాలిటీకి అతీతంగా ఎదురైన అపురూప సంఘటన అది.

రెండు చేతులు జోడించి, అప్రయత్నంగా కోరుకున్నాడు అన్నవరం స్వామిని ''సాత్విక్'', త్వరలో శృతి జీవితాన్ని లయబద్ధంగా గడిచేలా దీవించమని.

★